# ఆత్మసంబంధమైన కట్టడపు రాయి నెం. 102

# దేవుడు స్వస్థపర్చును

## (God Heals!)

నిర్గమ 15:26, "...నిన్ను స్వస్థపరచు యెహోవాను చే ఈ చక్కని పాటలను మనము విన్నప్పుడు – ఫినిక్సులోని ఒక సంఘముతో బ్రదర్ బ్రెన్హాం మాట్లాడు చున్నారు – నేను సోదరుడు అప్పటికే చెప్పాడు "నాకు సంతోషము, వారు దానిని టేపు చేయుచున్నారు, కారణము నేను దానిని చదువగోరుచున్నాను. నేను ఆ పాటలను వినగోరుచున్నాను, మరియు టేపును ఆడిస్తాను, మీరు కూర్చొని పాటలను వినవచ్చును".

సంగీతము వంటిదానికంటె అక్కడ ఏమియులేదు. మీకు తెలుసా, దేవుడు సంగీతము ద్వారా స్వస్థపర్చుతాడు. మీకు అది తెలుసా? దేవుడు సంగీతము ద్వారా స్వస్థపర్చుతాడు. దేవుడు ప్రేమ ద్వారా స్వస్థపర్చుతాడు. చూడండి? దేవుడు మందులు ద్వారా స్వస్థపర్చుతాడు. దేవుడు ప్రార్ధన ద్వారా స్వస్థపర్చుతాడు. దేవుడు స్వస్థపర్చు మార్గములు ఎన్నో యున్నాయి. నీకు ఏవిధమైనది అవసరమో దానిపై అది ఆధారపడి యున్నది.

కొన్నిసార్లు ఒక చిన్న ప్రేమతో నీవు చేయి బయటకు దాచినపుడు, అది సరిగ్గా ఒక పాత గాయమును స్వస్థపర్చుతుంది, ఏదో ఒక పాత కక్ష్య కలిగిన భాగము లేకు అలాటిది ఏదో బాగుచేయబడుతుంది. అది తిన్నగా అక్కడే బాగుచేయ బడుతుంది. కేవలము. ఒక చిన్న ప్రేమ, ఒక చిన్న శ్రద్ధను చూపును.

కొన్నిసార్లు నీవు అంతా బ్రద్దలైపోయినప్పుడు, మరియు మనము పిలిచి యున్నట్లుగా, అగాధములోనికి దిగిపోయినప్పుడు, మనము ఆ టేపులు పెట్టినపుడు, ఆ సంగీతముగాని, ఆ పాటగాని, దానిని వినిపిస్తుంది. మొదటి సంగతి మీకు తెలుసా, మీరు మీయొక్క కాళ్ళను చమరటం ప్రారంభిస్తారు, లేక మీ చేతిని, అప్పుడు అదంతయూ సమాప్తమై పోతుంది. నీవు తిన్నగా పైకిలేచి మరలా నీవు బయటకు వెళ్ళుటకు సిద్ధపడతావు. (1)

ఇప్పుడు అనేక మార్గములలో దేవుడు స్వస్థపర్చుతాడు. (1 పేతురు 2:24-25). ఈ మధ్యనే ఒక వైద్యుడు నన్ను అడిగాడు, "బ్రెన్‌హాం సోదరుడా, ఔషధమును గూర్చి నీ యొక్క అభిప్రాయమేమిటి? నేనన్నాను, "మంచిది, దేవుడు మాత్రమే స్వస్థపర్చువాడై యున్నాడు" నేనన్నాను, బైబిలు అబద్దమాడదు, మరియు బైబిలు చెప్పియున్నది", "నీ వ్యాధులన్నిటిని బాగుచేయు ప్రభువును నేనే" (కీర్తనలు 103:1-3), మరియు నేను అన్నాను, బైబిలు అబద్దమాడలేదు, దేవుడు ఔషధము ద్వారా స్వస్థపర్చుతాడు. ప్రేమ ద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు. అవగాహన ద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు, శ్రద్ధవహించుటద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు. ప్రార్థన ద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు. అద్భుతములు ద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు. సంపూర్ణముగా విషయమంతయూ ఏమనగా, దేవుడు స్వస్థపర్చుతాడు. అది అంతే, దానికున్నదంతయూ అదియే, ఆయన స్వస్థపర్చువాడు".

సృజించునట్టి మందులు మనకులేవు, మరియు నీ చేతిలో ఏ మందు, ఒక కణమును ఏదియు నీ దేహములో సృజించలేదు, ఏ మందు స్వస్థపర్చలేదు. మనము ఒక పన్నును తొలగించగలము, ఒక ఎపెండిక్సును (ప్రేవును) మనము తొలగించ గలము, లేక పిత్తాశయమును మనము తొలగించగలము, కాని ఎవరు దానిని బాగుచేసియున్నారు? దేవుడు. ఏ మందును రక్తకణమును నిర్మించలేదు. దేవుడు మాత్రమే స్వస్థపర్చువాడై యున్నాడు, మరియు మనము దానిమీద మాట్లాడబోవు చున్నాము. (2)

మరియు మీలో ప్రతిఒక్కరూ దానిని గ్రహిస్తారని నా నమ్మకము, విశేషముగా ప్రార్థించబడగోరువారు, నెమ్మది లేని మీ ఇబ్బందులు ఏ వైద్యుడు వాటిని ముట్టలేదు.

వైద్యులు ప్రజలకు సహాయపడతారని మనము నమ్ముతాము. దేవుడు ఔషధము ద్వారా స్వస్థపర్చుతాడు. శస్త్రచికిత్స ద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు. అవగాహన ద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు. ప్రేమద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు. కొంచెము ప్రేమ చిన్నగా. కొంచెము దూరముగా వెళ్ళినపుడు అది స్వస్థపర్చుతుంది. ఎవరైననూ ఎంతో కలవరము చెందియుండగా, నీవు వారిని ప్రేమించుచున్నావని కొంచెము ప్రేమను చూపుము. చూడండి? దేవుడు ప్రేమద్వారా స్వస్థపర్చుతాడు. ప్రార్థన

ద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు. అద్భుతముల ద్వారా దేవుడు స్వస్థపర్చుతాడు. ఆయన వాక్యము ద్వారా దేవుడు స్వస్థపర్చు తాడు, (కీర్తన 107:20), దేవుడు స్వస్థపర్చుతాడు! అది ఏ అవకాశమైయున్నను, దేవుడు దాని ద్వారా స్వస్థపర్చుతాడు. దేవుడే స్వస్థపర్చువాడై యున్నాడు, ఏలయనగా ఆయన చెప్పియున్నాడు, "నీ రోగములన్నిటినీ స్వస్థపర్చు యెహోవాను నేనే". కాబట్టి అవన్నియు తప్పక కలిసి పనిచేయవలసి యున్నది, మరియు వివిధమైన పరిచర్యలలో యున్న మనిషి, దానికొరకు కలిసి పనిచేయవలసియున్నది. చూడండి? ఇప్పుడు, అయితే వారు దానిని చేయరు, కారణము వారు దానిని చేయుటకు, ఒక నిర్ణీతమైన నిర్ణయమును తీసుకొనుటకు వారు అడ్డగించబడతారు, ఏలయనగా వారియొక్క ఫలానా సంఘశాఖ దానిని చేయుటకు వారిని అనుమతించదు. కాని అది సత్యమును ఆపలేదు, మామూలుగానే, దేవుడు స్వస్థపర్చుతూ ముందు వెళతాడు. (3)

"మనము ఒక మనిషిని చూస్తాము, ఆయన ఒక సమాధిలోనుండి ఒక మనిషిని పిలిచి బ్రతికించగలిగారు, (తె॥తే॥ దారుడు), ఈ అద్భుతమైన సూచకక్రియలన్నిటిని ఎవరు చేయగలరు, ఆయనే సిలువ మీద ముఖమంతయూ ఉమ్మితో వ్రేలాడుచున్నాడు. సైనికులు ఆయన గరమును గుంజియున్నారు, ఆయన ముఖము మీద ఉమ్మిని వేసియున్నారు. "మరియు ఆయన వీపును గుజ్జుగా నలుగగొట్టియున్నారు మరియు ముప్పదితొమ్మిది కొరడా దెబ్బలతో ఆయనను కొట్టారు". (యెషయ 53:4-5). వారు 40 వ దెబ్బను కొట్టలేక పోయారు. మరియు మీకు తెలుసా, ఈ దినమున ప్రపంచములో 39 అతిపెద్ద రోగములు మనిషికి యున్నవి. వ్రేలాడుచున్న వారులతో సీసపుమొనలు గుత్తులుగా కలిగియున్న కొరడాతో వారు ఆయన వీపును ప్రక్కటెముకలు కనబడునట్లుగా కొట్టియున్నారు. "నా ఎముకలన్నియు స్థానము తప్పియున్నవి" అని ఆయన కీర్తనలలో అన్నాడు. (కీర్తన 22:11-19), (4)

ఒక మనిషిని దేవుడు స్వస్థపర్చుట మనము చూసియున్నప్పుడు... ఇక్కడ కొన్ని దినముల క్రితము మా ఆలయములోనికి, వారు ఒక చిన్నపాపను ఒక పరుపు మీద తీసుకొని వచ్చియున్నారు. మరియు వారు రాత్రి సమయములో

వీధిలో ప్రయాణము చేయుచుండగా నన్ను పిలిచియున్నారు. "ఆ పాప జీవించలేదు". కాన్సరు వ్యాధి ఎంతో ముదిరిపోయినది. దరిదాపుగా ఆ పాప 17 సంవత్సరముల వయస్సు... ఆమె కనీసము అక్కడికి చేరుకొనలేదు. ఆమె అక్కడకు చేరుకొనకముందే ఆమె చనిపోతుంది" అది ఒక దయనీయమైన సంగతి, ఒక చిన్న చక్కని 17 సంవత్సరముల పాప.

నా సంఘమునకు ఒకదానిని ఋజువు చేయుటకు, నేను ఆ బిడ్డను ఎన్నడూ ఏమాత్రము తాకలేదు. నేను లోనికి నడిచివెళ్ళాను. పడకపై ఆ బిడ్డ యుంచబడి యున్నది.... కారణము అక్కడ ఇతర వ్యాధిగ్రస్థులైన ప్రజలు యున్నారు, కానీ నేను ఆ బిడ్డపట్ల శ్రద్ధ కలిగియున్నాను, ఆమె యొక్క ఆత్మను పట్టుకొనుటకు నేను ఆమెతో మాట్లాడి యున్నాను. మరియు ఒక చక్కని చిన్నబాలికగా ఆమె కనబడు చున్నది, ఎందుకు ఆ బిడ్డ కాలము రాకమునుపు సమాధిలోనికి వెళ్ళాలో లేక ఏ కారణము నేను చూడలేదు; మరియు అది దయ్యము, ఆమె ప్రాణమును తీసుకొనుటకు ప్రయత్నము చేయుచున్నది, కాబట్టి నేను "ఎంతమాత్రము ఆ బిడ్డను తాకలేదు, తిన్నగా వాక్యము ప్రకటిస్తూ వేదిక నొద్దకు వెళ్ళియున్నాను". మరియు తిన్నగా వాక్యముతో నిలబడియున్నాను. మరియు ఎంతత్వరగా వాక్యము ఆమెను స్వస్థపర్చియున్నదనగా, చివరకు ఆమె పైకిలేచి నడుచుకొంటూ వెళ్ళిపోయినది; ఇప్పుడు చక్కగా యున్నది, అందరివలె ఆ పాప జీవించుచున్నది, కాన్సరు ఛాయ కూడా ఎక్కడా ఆమెకు లేదు, నేను కనీసము ఎన్నడూ ఆమెను ముట్టలేదు.

చూడండి, వాక్యము ముందుకు వెళ్ళియున్నది, మరియు ఆమె వాక్యమును నమ్మి ఎ యున్నది, మరియు వాక్యము దేవునియొక్క జీవము మరియు శక్తియైయున్నది. మరియు దానిని చేసియున్నది వాక్యమే. వాక్యము రోగులను స్వస్థపర్చుతుంది (మార్కు 7:24-30), మత్తయి 8:5-13). (5)

మొన్నటి రాత్రి నేను ఎంతో ఆశ్చర్యపడ్డాను. ఒక చిన్న స్త్రీ వేదికనొద్దకు వచ్చి యున్నది. అక్కడ అది మూడు వేల డాలర్ల విలువగల స్థలము, ఆమె ములమునకు రంగులు మరియు అలాటి అలంకరణతో యున్నది. ఆమె అక్కడ నిలబడి పలుకుచున్నది. "నీవు ఒక లూథరన్" వైయున్నావు, అని నేను పరిశుద్ధాత్మద్వారా

అన్నాను, ఆమె అన్నది. “అవునండి”, మరియు నేనన్నాను. “ఇక్కడ ప్రార్థించ బడుటకు నీవు యున్నావు”, మరియు నీవు ఇప్పుడు నడుచుచున్న రీతిగా నడుచుటకు కారణము ఏమనగా, ఇదివరకు నీయొక్క మోకాళ్ళు విరిగిపోయియున్నవి. “నేనన్నాను, దానికి కారణము నీవు నాలుగు సంవత్సరముల క్రితము కారు నడుపుచుండగా కారు ప్రమాదము వలన అది జరిగినది”. ఆమె అన్నది, “అది నిజము” నేనన్నాను. “నీ యొక్క వైద్యుడు చిన్న ఒక పొట్టిమనిషి, బట్టతల గలవాడు మరియు కళ్ళజోడు ధరిస్తాడు” ఆమె అన్నది, “అది సత్యము”, మరియు నేనన్నాను, “అతడు నీకు వైద్యము చేయుచున్నాడు. అది నీ మోకాళ్ళలోని ఎముకలో యుంది. ఆ ఎముక చుట్టూ కండ క్రుళ్ళిపోవుటను బట్టి అది క్షయవ్యాధిగా మారియున్నది” ఆమె అన్నది. “అది సత్యము”..

మరియు ఆమె అన్నది. “నాకు ఏమైనా నిరీక్షణయున్నదా? నేనన్నాను. “అది నీవు ప్రభువైన యేసును సమీపించుటపై ఆధారపడియున్నది”. ఆమె అన్నది, “నీవు నాకు సహాయము చేయగలవా?” నేనన్నాను. “ఇప్పుడు, నీకు ఎవ్వరూ సహాయము చేయలేరు, దేవుడు నీకొరకు సిద్ధపర్చిన దీవెనలద్వారా నీకై నీవే సహాయము చేసుకోవాలి”. మరియు ఆమె అన్నది, “నేను ఇప్పుడు నా పూర్ణ హృదయము తో నమ్ముచున్నాను”. నేనన్నాను. “సహోదరీ, ప్రభువు నిన్ను స్వస్థపర్చి యున్నాడు; అది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నీవు స్వస్థపడియున్నావు”. ఆమె అన్నది, “మిస్టర్ బ్రెన్‌హాం, “నేను మోకరించలేను”, ఆమె అన్నది, “నాలుగు సంవత్సరముల నుండి నేను మోకరించలేని స్థితిలోయున్నాను”, ఏడ్చుచూ, తన చేతులను నలుపుకొంటూ నిలబడియున్నది. ఆమెను గమనిస్తూ ఒక గొప్ప జనసమూహమువారైన లూథరన్లు, ప్రెస్బిటేరియన్లు ఆమెను గమనించుచున్నారు. మరియు నేను అన్నాను.. “నీవు వేదికనొద్దకు వెళ్ళి ఎందుకు మోకరించకూడదు?” ఆమె అన్నది. “నేను ఎక్కడ తిన్నగా స్వస్థపడియున్నానో, అక్కడే నన్ను మోకరించ నియ్యండి”. ఆమె అడుగుల నుండి ఎన్నడూ ఆమె కదులలేదు, కాని ఆమె స్వస్థపడి యున్నదని ఆమె ఎరిగియున్నది. ఏదో సంభవించియున్నది. చూడండి? ఆమె దానిని ఎరిగియున్నది. ఏదో సంభవించియున్నది. చూడండి? ఆమె దానిని ఎరిగి యున్నది; అక్కడ దానిని గూర్చి ఏ ఊహించుటయును. లేదు (హెబ్రీ 11:1-2)

నేనన్నాను, "మోకరించు", మరియు నాలుగు సంవత్సరములలో రెండు మోకాళ్ళు, విరిగిపోయి యున్నవి, మరియు అవన్నియు, ఎముకలు ఏకముగా తిరిగి సరియైనవి, ఆ స్త్రీ, ఒక యవ్వనస్థురాలివలె, ఆమె బుగ్గలమీద కన్నీరు ప్రహించు చుండగా, తన చేతులను దేవునికి పైకి ఎత్తి, ఒక చిన్న బాలికవలె ఎంతో సులువుగా తనయొక్క చేతులను పైకెత్తి.. వేదికపై తన మోకాళ్ళను విదిలించియున్నది. అది ఏమైయున్నది? దేవుడు దానికొరకు ఒక మార్గమును ఏర్పాటుచేయవలసియుండెను. ఇప్పుడు, ఆయన వైద్యులను పంపి యున్నాడు. అది నిజము. మరియు వైద్యులు మంచివారే. వారు చేయగలిగినదంతా వారు చేసియున్నారు. అయితే దేవుడు ఒక మార్గమును సిద్ధముచేసియున్నాడు. అది అంతే. చూడండి? వైద్యుడు అతని పనిలో విఫలమైన తరువాత ఏమిటి? (తె॥తా॥దారుడు), మనయొక్క మార్గముకంటె దేవునియొక్క మార్గము ఎంతో ఉన్నతమైనది (యెషయ 55:8-9). ఎలాటి అద్భుతమైన విషయము! (6)

దక్షిణ ఆఫ్రికా దేశమునుండి వచ్చిన సోదరుడు సిడ్నీ జాక్సన్, ఆయన భార్య ఇక్కడ కూర్చొనియున్నారు. ఆయన ఇక్కడ నిలబడి నిజముగా అక్కడ జరిగిన సంగతులను గూర్చి అంశమును మీకు చెపుతాడు.

ప్రజలను గూర్చి నేను కొంచెము ఆశ్చర్యపోతాను. నేను వారిని స్వస్థతా కూటములలో కనుగొంటాను. ప్రజలు వేదిక మీదికి పూర్తి గ్రుడ్డివారుగా వచ్చుటను నేను చూస్తాను. మరియు వారు వచ్చి, ప్రార్థించబడిన తరువాత, వారు బైబిలును చదువుతారు, దేవునిని స్తుతిస్తూ క్రిందికి నడిచి వెళ్ళిపోతారు. మరియు ఆరు నెలల తరువాత వారు నన్ను కలుసుకొన్నప్పుడు, వారు మొదటిస్థానములో ఎంత గ్రుడ్డివారుగా యున్నారో అలాగే యుంటారు.

ఇప్పుడు, దైవికస్వస్థత కూడా నీ విశ్వాసముయున్నంత బలముగా అదియును యుంటుంది. మొన్నటి దినమున క్రిష్టియన్ బిజినెస్ మెన్ వాడైన రెవ. నికెల్స్, మొన్నటి దినమున సాక్ష్యములను తీసుకొంటూ ప్రజల ఫోటోలను తీయుచున్నాడు, అతడు ఎక్కడో దైవిక స్వస్థతకూటములలో స్వస్థత పొందియున్నాడు. నా భావము కాన్సర్ వ్యాధులు, మరియు కాన్సర్ చనిపోవుచున్నవారు, ఎన్నో, ఎన్నో సంవత్సరముల

క్రితము వారు స్వస్థతనొంది యున్నారు, మరియు వారు ఇంకనూ దానిని 14, 15 సంవత్సరములనుండి పట్టుకొని యున్నారు, వారికి ప్రార్థించబడి నప్పటినుండి, వారు ఇంకనూ ఆరోగ్యముగానే యున్నారు. మరియు వారిలో కొందరు లూయిస్ విల్ ఆసుపత్రిలో అక్కడ చనిపోయినవారి పట్టికలో యున్నారు. వారు 14, 15 సంవత్సరముల క్రితము చనిపోయియున్నారు, మరియు కొందరు ఇక్కడ జీవించుచున్నారు. వారు యుండవలసినంత ఆరోగ్యముగా వారున్నారు.

అది నీయొక్క విశ్వాసము ఎక్కడ నిలబడియున్నదో దానిపై ఆధారపడి యున్నది. నీ రక్షణ కూడా అంతే, నీయొక్క ఒప్పుకోలు మంచిగాయున్నంతవరకు నీ రక్షణయు నీ స్వస్థతవలె నిలిచి యుంటుంది. తె॥తే॥ దారుడు. అయితే నీ యొక్క ఒప్పుకోలు పడిపోయినపుడు, నీ రక్షణయు వెళ్ళిపోతుంది. ఏలయనగా నీయొక్క ఒప్పుకోలుపై విజ్ఞాపనలు చేయుటకు ఆయన దేవుని యొక్క కుడిపార్శ్వమున కూర్చొండి యున్నాడు, అదే సంభవిస్తుంది (హెబ్రీ -4:14-16; రోమా 10:8-10), (8)

దైవిక స్వస్థత, శుద్ధీకరణము, మరియు దేవుని యొక్క శక్తులు, నీ విశ్వాసమున్నంత వరకు అవి వుంటాయి. నీ విశ్వాసము తప్పిపోయినపుడు, అప్పుడు నీ అనుభవము తప్పిపోయినది. అది కల్వరిలో క్రీస్తు ముగించిన కార్యములపై కేవలము ఆధారపడి యున్నది. నీ సాక్ష్యము సరిగా యున్నంతవరకు నీవు శుద్ధిచేయబడి యున్నావు, నీవు శుద్ధీకరించబడిన జీవితమును జీవించినంతకాలము, మరియు దేవుడు నిన్ను శుద్ధిచేసి యున్నాడని నమ్మినంత వరకుబీ నీవు శుద్ధీకరించబడియున్నావు, అంతయూ ఆయన యొక్క కృపపై మరియు ఆయన యొక్క యోగ్యతలపై లెక్కించినంతవరకు నీవు శుద్ధీకరించబడి యున్నావు. మరియు నీవు స్వస్థతను అంగీకరించియున్నంతకాలము, దానిని అలాగు నమ్ముతూ ముందుకు వెళ్ళినంతకాలము, నీవు దానిని నమ్మినంతకాలము నీవు స్వస్థపడతావు, నీవు దానిని అనుమానించిన వెంటనే... మరియు ఇక్కడ కూర్చొనియున్న ఒక మనిషిని, ఒక రవ్వంత రోగములేని మనిషిని మీరు తీసుకోండి, మరియు అతడు తన హృదయములో అతడు రోగియైయున్నాడని నమ్మటను తలంచనియ్యండి, వారు నిన్ను ఒక రోగిగానే కట్టడములో నుండి మోసికొని వెళతారు. నీ విశ్వాసము

ప్రకారము, అది నీకు జరుగుతుంది. అది క్రైస్తవ శాస్త్రముకాదు, ఆ విషయముపై నీ మనస్సు అని నా భావము కాదు. అది నీవు జీవించుచున్న వాతావరణమై యున్నది. (9)

ఆయన ఆశ్చర్యకరుడుకాడా? ఇప్పుడు, యోచించండి, మన భావము అదే; ప్రతిదీ చుట్టు ముట్టడివేయబడి యున్నది. నేను ఇక ఎంతమాత్రము నా ఆలోచనను చేయను. ప్రభువా, నేను ఇదివరకు ఆలోచించినట్లుగా నేను ఆలోచన చేయను. నీవు ఆలోచన చేసినట్లు నేను ఆలోచించబోవుచున్నాను. మరియు నేను స్వస్థపడి యున్నానని నీవు వాగ్దానము చేసియున్నావు. (యెషయ 53:4-5). నేను దానిని ఆలోచిస్తాను. నేను నాయొక్క ఆలోచనను నీకు స్వాధీనపర్చుతాను. నేను ఇక ఎంతమాత్రము నా వ్యాధినిగూర్చి నేను చింతించను. నేను కలిగియున్న వ్యాధిని గూర్చి ఆలోచించినను నీవు చెప్పియున్నదానిని తప్ప మరిదేనిని గూర్చియు నేను ఆలోచించను".

ఇప్పుడు, కొన్ని నిమిషములక్రితము నీ ముందే తిన్నగా నిలబడియున్న ఒకమనిషి అక్కడయున్నాడు, నీవు ఇక్కడ రోగిగాయున్నావు, అయితే అక్కడ ఒక ఆరోగ్యవంతుడైన వ్యక్తి నిలబడియున్నాడు. తిన్నగా ఆ ఆరోగ్యముతోయున్న వ్యక్తిలోనికి పైగా నిన్ను యేసుక్రీస్తు పిలుచుచున్నాడు. ఇప్పుడు, నీవు సరిగ్గా, విశ్వాసము ద్వారా, నీవు కళ్ళు మూసుకొని యుండగా, తిన్నగా నీవు ఆ ఆరోగ్యకరమైన దేహములోనికి నడువుము, తరువాత నీవు ముందుకు నడుస్తూనే యుందుము. (10) మీరు చూడండి, అది నీయొక్క విశ్వాసమైయున్నది; అది ఎన్నడూ నీయొక్క భావనలు కాదు. అది ఎన్నడైనా అలా యుంటుందా అని కాదు, లేక నా చెయ్యి తిన్నగా లేదు అని కాదు... అది దానితో చేయునది ఒక్కటి కూడా లేదు. దానిని చేయునది అది నా విశ్వాసమై యున్నది. తిన్నగా మనముందే మనము విశ్వాసము ద్వారా పరిపూర్ణముగా స్వస్థపడిన ఒక వ్యక్తి యొక్క రూపమును చూస్తాము. మరియు అప్పుడు ఆ వ్యక్తిలోనికి తిన్నగా నడిచి వెళ్ళువరకు అడుగులు వేయుము. అక్కడే నీవున్నావు. అదే దానిని చేసియున్నది. నీయొక్క విశ్వాసము, నీ యొక్క భావనలు కాదు; నీ విశ్వాసము దానిని చేసియున్నది. అయితే వందనములు మరియు దేవునికి మహిమ కలుగునుగాక. (11)

నేనంటాను, మనము దేవుడు సిద్ధపరచిన మార్గమునకు లోబడినట్లైతే, కుష్ఠువ్యాధి విడిచిపోతుంది, రోగము విడిచిపోతుంది, సమస్తమును విడిచిపోతుంది, అయితే మనము ఈదినము కొరకైన ఆయన మార్గమునకు తప్పక రావలసియున్నది. ఇప్పుడు యోర్ధాను నదిలో మునుగుట ఏ మేలు చేయదు, అది నయిమాను కొరకై యై యున్నది, ధర్మశాస్త్రము యూదులకై యున్నది, ఇది కృప ద్వారాయై యున్నది. (12)

దేవుడు ఏదైనా చెప్పినపుడు, అది జరుగవలసియున్నది. కాబట్టి నీవు దేవునియొక్క అర్హతలను కలుసుకొన్నప్పుడు, కేవలము గుర్తుంచుకో, దేవుడు తన్నుతాను ప్రత్యక్షపర్చు కొనును మరియు దానిలోని మిగిలిన దానిపట్ల ఆయన శ్రద్ధవహించును, ఒక ముగించబడిన కార్యముగా నీవు ముందుకు కొనసాగుము. ఓ, అది అద్భుతముకాదా? ఓ, మై, ఆలోచించండి, కొంచెము దేవునికి చెప్పండి. దేవుడు చెప్పాడు, "నీవు దానిని చేసినట్లైతే, నేను దానిని చేస్తాను" మంచిది, నేను వెళ్ళి ఇది చేసినట్లైతే, ఆయన తప్పక దానిని చేయవలసియున్నది.

ఇప్పుడు, దయ్యము అంటాడు, "చూడు, ఆయన ఆలశ్యము చేస్తాడు". అది ఏ బేధమును చెయ్యదు. ఒకసారి దానియేలు ప్రార్ధించినపుడు, ఎన్నడైనా దేవునిదూత అతని యొద్దకు వచ్చుటకు ముందు 21 దినములు పట్టినది (దానియేలు 10:12-13). అయితే అతడు నిరుత్సాహపడలేదు; ఆయన ఎలాగైనా వస్తాడని అతడు ఎరిగియుండెను, కాబట్టి, ఆయన వచ్చువరకు అతడు వేచియుండెను. అది సత్యము, ఓ, అప్పుడే నీవు విశ్వాసమును పొందుచున్నావు.

అయితే లోపట భాగము స్వస్థపడునట్లు మనకు ఆత్మయొక్క స్వస్థత పరిచర్య అవసరమై యున్నది, ఏలయనగా అదే కడవరకు నిలిచేది. నీవు నిత్యజీవమును పొందుతావు. నిత్యజీవము అదృశ్యముకాదు లేక ముసలది కాదు; అది ఒకేవిధముగా వుంటుంది. (యోహాను 5:24) (13) పరిశుద్ధాత్మను ఏ వ్యక్తిమీదికైనా రానియ్యండి, అది నిజముగా అక్కడ దిగువలో ఏదో యుంటుంది? ఒక స్వస్థత లోపట నుండి వస్తుంది. అది నీలోని ఆత్మనుండి స్వస్థతను రానియ్యండి (2 కొరింథీ 4:7) (14)

మరియు మాలో ప్రతిఒక్కరికి అది ఎంతో యదార్థముగా యుందునట్లు, మా యొక్క ఆత్మలు మాలో మందునట్లు, మా ఆత్మలు బలపడునట్లు, మా చేసాములు స్వస్థపరుచునట్లు, మా ఆత్మలు క్రొత్తగా తయారుచేయబడాలని, ఆయన మనలను కలిగియున్నట్లు దేవునియొక్క రూపములోనికి మేము సృజించబడవలెనని మేము ప్రార్థన చేయుచున్నాము. (15)

నా స్నేహితుడా, ఒక్క విషయములో నేను మీతో యదార్థముగా యుండాలను కొనుచున్నాను. అదే మార్గములో, ఆయనకు చేయు సేవ ఆధారముపై దేవుడు స్వస్థపర్చుతాను. చూడండి? అది ఆయనను సేవించు ఆధారముపై యున్నది, మనము తప్పక ఆ ఆధారము పై మన స్వస్థతను అంగీకరిచవలసి యున్నది, అదే మనము స్వస్థత నొందిన తరువాత ఆయనను సేవించుట అనే ఆధారము. ఇప్పుడు, బైబిలు చెప్పియున్నది. "మీరు ఒకరి పొరపాట్లు ఒకరితో ఒప్పుకొనుడి (యాకోబు 5:16). మీరు స్వస్థతనొందునట్లు, ఒకరికొరకు ఒకరు ప్రార్థన చేయండి చూడండి?. అది నీవు ఆయనను సేవించుటకు అనే ఆధారముపై యున్నది. ఇక్కడ మీలో అనేకులు, బహుశ, చనిపోవుచున్న స్థితిలోయుండవచ్చు. ఏదో సంభవించక పోయినట్లైతే నీవు తప్పక చనిపోవాలి. అలాగైతే మీ హృదయములలో నేను అది కోరుచున్నాను...

ఇప్పుడు, మేము నీకు నూనె రాస్తాము (యాకోబు 5:14-15). మేము నీ కొరకు ప్రార్థిస్తాము, నీయొక్క కాపరి మరియు నేను ఒక విశ్వాస సహితమైన ప్రార్థనను చేస్తాము, మేము చేయగలిగినదంతయూ చేస్తాము. అయితే నీకై నీవుగా క్రీస్తుతో సహవాసములోనికి ప్రవేశించనంతవరకు, అది నీకు ఏ మంచి చేయదు. చూడండి? నీవు తప్పక ఆ సహవాసము లోనికి రావలసియున్నది. (16)

మరియు ఏవిధమైన కూటములోనైనను పరవాలేదు, వాక్యము ప్రాధాన్యతను తప్పక కలిగియుండవలెను. అది తప్పక మొదటగా యుండాలి. మరియు ఆత్మ యొక్క స్వస్థత ఎల్లప్పుడు మొదటిదై యున్నది. ఎందుచేత, ఒక మనిషి ఆత్మద్వారా తిరిగి జన్మించినపుడు (యోహాను 3:3-5) అతడు అమర్త్యుడైయున్నాడు, అదే నిత్యజీవము, మరియు అతడు. ఎన్నడూ నశించడు (యోహాను 5:24).

అయితే ఒక మనిషి శరీరములో స్వస్థతనుపొందినపుడు, అది కేవలము ఒక్క నిర్ణీతకాలమునకై యున్నది. కాని ఆత్మయొక్క రక్షణ శాశ్వతమైనదై యున్నది. అతడు క్రీస్తులో ఒక నూతన సృష్టిగా మారతాడు (గలతీ 14–15). అతడు తన ఆత్మరక్షణ పొందినపుడు అయితే దైవికస్వస్థత ప్రాయశ్చిత్తముతో జతచేయబడి యున్నది; ఏలయనగా నూతన ప్రాయశ్చిత్తము పాతదానికన్నా శ్రేష్టమైనదైయున్నది. మరియు పాతప్రాయశ్చిత్తము స్వస్థతను కలిగియున్నది. “మన అతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపర్చబడెను. అతడు పొందను దెబ్బలచేత మనము స్వస్థత నొందితిమి” జరిగిపోయిన కాలము, మనము స్వస్తతనాంది. యున్నాము. ఓ, అది అద్భుతమైయున్నది? (17)

మనము ఎవరినీ స్వస్థపర్చలేమని మనకు తెలుసు, మనము కేవలము వారికొరకు ప్రార్ధన చేస్తాము, మరియు నేను ఎవరినీ స్వస్థపర్చలేదు, ఇంకనూ, అయితే నిశ్చయముగా గొప్ప జవాబులు ప్రార్ధన ద్వారా వచ్చుటను, ప్రభువు రోగులను స్వరపర్చుటను నేను చూసి యున్నాను.

శరీరస్వస్థత మాత్రమే కాదు, ఆత్మస్వస్థత కూడా. అది శరీరస్వస్థతకంటే ఎంతో అవసరమైయున్నది. ఇప్పుడు, అది సాధ్యమే, ఎలాగనగా నీవు దీర్ఘకాలము జీవించినట్లైతే, మరలా నీవు రోగగ్రస్తుడవుతావు. బైబిలు చెప్పినది, “నీతిమంతునికి కలుగు ఆవరలు అనేకము, అయితే వాటన్నిటిలోనుండి యెహోవా అతనిని తప్పించును (కీర్తనలు 34:19). మనకు ఎన్నో ఇబ్బందులు వాగ్దానము చేయబడి యున్నవి, కాని వాటినుండి ఒక విడుదల కూడా మనకు వాగ్దానము చేయబడి యున్నది. (18)

మరియు కాబట్టి, దైవికస్వస్థత, ప్రాముఖ్యమైనది మన ఆత్మయొక్క దైవిక స్వస్థత, క్రీస్తుయొక్క శరీరము నేను ఎరిగియున్నదేనికంటెను ఎక్కువగా స్వస్థత అవసరమైయున్నది. అదే క్రీస్తుయొక్క శరీరము, అది ఒక వ్యాధిగ్రస్థమైన శరీరముగా మారువరకు, అది మనుషుల యొక్క వేదాంతము ద్వారా, సంఘశాఖలయొక్క బేధముల ద్వారా, అది ఎంతగానో విరిగి పోయియున్నది. మరియు నేను మీకు చెపుతాను, దానికి స్వస్థత అవసరమైయున్నది, గొప్ప స్వస్థత కాబట్టి ఇక్కడయున్న

ఆయన శరీరము యొక్క భాగమును స్వస్థపర్చుటకు దేవుడు ఒక గొప్పకార్యమును చేస్తాడని నేను నమ్ముచున్నాను. (19)

ఇప్పుడు ప్రభువా, నీవు వారిని స్వస్థపచ్చుమని నేను ప్రార్థన చేయుచున్నాను, అయితే అన్ని స్వస్థతలలో గొప్ప స్వస్థతను ఇమ్ము! వారియొక్క భౌతికశరీరమును కాన్సర్ వ్యాధి నుండి, క్షయవ్యాధి నుండి, గుండె నిమ్ము, మరి అలాటిదేదో, దానినుండి నీవు వారిని స్వస్థపర్చి నట్టైతే, వారు మరలా వ్యాధిగ్రస్థులవుతారు, సందేహములేదు, వారు ఇంకా దీర్ఘకాలము జీవించినట్టైతే, వారియొక్క దేహము ఇంకనూ పాపముక్రింద యున్నది, అదే శాపము, కాని వారు నిజమైన దైవిక స్వస్థతను పొందుదురుగాక, ఆత్మయొక్క స్వస్థత, అది వారిని ఒక నూతనసృష్టిగా చేస్తుంది (2 కొరింధీ 5:17), మరణములోనుండి జీవములోనికి వారు దాటియున్నారు. మరియు అప్పుడు వారి ఆత్మ విమోచించబడిన తరువాత, వారు వారియొక్క చేపాము యొక్క విమోచన కొరకు ఈ పాతగుడారములో (దేహములో) కనిపెట్టుదురు, ప్రభువా దానిని దయచేయుము. (20)

మేము మార్గము యొక్క అంతమునకు వచ్చినప్పుడు, ఎప్పుడు మరియు ఎక్కడ మేము రోగులము కాదోవుచున్నామో మాకు తెలియదు. మేము మా యొక్క మనస్సులో రోగమును కలిగియుండవచ్చు; అక్కడ ఒక ఒక ద్వారము మాయొక్క మెదడునే నిజముగా హరించి వేయును; మరియు మేము ఏదైనా చెపుతాము లేక మార్గము యొక్క అంతములో ఏదైనను చేస్తాము. మాకు తెలియదు. కాని, మీరు చూడండి, క్రీస్తులో మనము ఇదివరకే స్వస్థతను పొందియున్నట్లైతే ఏ రోగము మనము వచ్చినప్పటి కిలెక్కకాదు, లేక ఏ స్థితిలోనికి మనము వెళ్ళినప్పటికి లెక్కకాదు. విమోచనా దినము వరకు మనము పరిష్కరించబడి యున్నాము. ఎఫెసీ 4:30 చెప్పుచున్నది. "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి; విమోచనాదినము వరకు ఆయన యందు మీరు ముద్రించబడియున్నారు (మరణము వరకు కాదు, కాని) విమోచనా దినమువరకు మీరు ముద్రించబడియున్నారు". చూడండి. మరణము ముగించబడిన తరువాత, నీవు ఇంకనూ ముద్రించబడియున్నావు. (21)

ఒక వైద్యుడు అన్నాడు, “మిస్టర్ బ్రెన్‌హాం, నేను స్వస్థతమీద నీ పుస్తకములను చదివియున్నాను. నేను నిశ్చయముగా మీతో సమ్మతిస్తాను. నేను నీకు చెప్పబోవు చున్నాను. వైద్యశాస్త్రము ద్వారా సంపూర్ణముగా కొన్ని కేసులను నేను ఋజువు చేస్తాను... ఒక వ్యక్తి సంపూర్ణముగా కాన్సర్వ్యాధితో సోకియున్నప్పుడు, లేక క్షయవ్యాధి, లేక ప్రేవుల పూత, లేక అలాటి తీవ్రమైన ఏదో వ్యాధి. అది అతనిని చంపివేయ బోవుచున్నదని మాకు తెలుసు, మరియు మేము ఆ సంగతి అతనికి చెపుతాము. అతడు ఎంతో చీల్చివేయబడతాడు, నిరుత్సాహపడతాడు, కోపపడతాడు, తల్లక్రిందులవుతాడు, అలాగు ముందుకు వెళతాడు.

ఆ రోగి తిన్నగా అక్కడే చనిపోతాడు. కాని సాధారణముగా ఆ వ్యక్తి ఒక క్రైస్తవుడైయున్నట్లైతే, చనిపోవుటను అతడు లెక్కచెయ్యడు. అది మనము చేయవలసిన కార్యములలో ఒకటి, చనిపోవుట మనలో భాగమైయున్నందున, అతడు ముందుకువెళ్ళి దానిని తీసుకొంటారు: “నా కాలము పూర్తి అగువరకు నేను జీవిస్తాను”. అలాటి వ్యక్తి దరిదాపుగా విశ్రమించినట్లే (కారణము ఏ భయములేదు, ఎందుకనగా అతడు క్రైస్తవుడై యున్నందున. తె॥తా॥ దారుదు) అది అతనిని చంపు వరకు, అతడు వ్రేలాడుచూ, ఇంకా ముందుకు, ముందుకు, ముందుకు వ్రేలాడుచునే యుంటాడు”. (22) భౌతికమైన రోగముకంటె ఇంకా పెద్దదైన రోగముయున్నది. అది ఎంతో అవసరమై ఎ యున్నది. ఈ గొప్ప సంఘటన సంభవించుటకు ముందు మనము సిద్ధపడియుండవలసి యున్నది... సిద్ధపడి యుండుట ఎంతోమంచిది. నేను ఆరోగ్యముగాయుండి, ప్రభువుతో వెళ్ళుటకు సిద్ధముగా లేకుండుటకంటె, నేను రోగిగానే యుండి ప్రభువుతో వెళ్ళుటకు సిద్ధముగా యుంటాను. కాని ఏమైనప్పటికి, మనము ఆరోగ్యముగాను మరియు ఆయనతో వెళ్ళుటకు సిద్ధముగాను యుండవలెనని దేవుడు కోరుచున్నాడు. ఆత్మ మరియు శరీరము (1 థెస్స 5:23-24). ఏలయనగా ఆయన మన రోగములన్నిటిని బాగుచేయువాడు, మన సంకటములన్నిటిని కుదుర్చువాడు. ఆ సంపూర్ణమైన ఉ ద్దేశ్యము కొరకే ఆయన చనిపోయాడు (యెషయ 53:4-5), (23)

Reference:
1) "Look" (53-0428), par 4-9
2) Jesus Christ The Same Yesterday, Today And Former (30877) 64-46
3) He Cares, Do You Care (53-0721), 43-44
4) "When Their Eyes Were Opened 155-0429), per E 29-30
5) "The End Time Sign Seed (62-0319), par Eg
6) Making A Way (56-0304), par E 25
7) "Questions & Answers 1 (54-08234), 600 pg 990031
8) Hidden Life Wen Christ (56-0213), par 20, E-22-23
19) "The Supernatural, (55-6129) par E-28
10) Go Wake Jesus" (3-1150) per 274
11) "What Shall I Do With Jesus" (03-1124M), par 34
12) "Gods Provided Way For This Day (04-02006), par 12
13) "The Patmos Vision (60 1204E), par 95-97
14) "Power of Transformation" (55-1031M), par 276 [15] "Oneness" (02-0211), par. 10
16) "Beyond The Curtain of Time" (51-0305), par 67-89
17) "Hear Ye Him (57.0125) par E-11.
18) Conferences (51-0410) par E-2
19) "The Identified Christ Of All Ages (64-0401), par t
20) The God Of This Evil Age (60-0001M), par 180
21) The Testimony of a True Witness" (01-1105), par 71
22) The Way Back (02-1123), par 5-93
23) The Sudden, Secret Going Away of the Church (8-1012), par ES DO.
Spiritual Building - Stone No. 19 (now 2013) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328
Schomberg, Germany,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it (Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

తెలుగు అనువాదం
Daniel Kattupalli
(PO) Kuntamukkala,
(Via) G Konduru,
Krishna Dist, A.P., Pin-521 230. Cell: 96033 51718.

(First Print: July 2014, 1000 copies)